

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త


# చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం

## -రైతుల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం-మంత్రి దామోదర్ రాజనర్సింహా

**సంగారెడ్డి టౌన్, అక్టోబరు 5, ప్రభాతవార్త:** రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు అధైర్యపడాల్సిన అవసరం లేదని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా అన్నారు. జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోని కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో రెవిన్యూ, వ్యవసాయ, మార్కెటింగ్ పోలీసు, రవాణా శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రి దామోదర్ రాజనర్సింహా జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు తీసుకుంటున్న చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహా మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఖరీఫ్ సీజన్లో సూపర్ ఫైన్ రకానికి క్వింటాళుకు 2320 రూపాయలు, కామన్ వెరైటీకి 2300 రూపాయలుగా నిర్ధారించామన్నారు. అధనంగా సన్నాలకు 500 రూపాయల బోనస ఇవ్వాలని నిర్ణయించామన్నారు. రైతులకు ఇబ్బందులు కల్గకుండా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. గన్నీ బ్యాగులు రవాణా వాహనాలు సమయానికి అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ధాన్యం మిల్లులకు చేరేవరకు అధికారుల పూర్తిగా బాధ్యత వహించాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద నిగా ఏర్పాటు చేయడంతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి సన్న రకం ధాన్యం రవాణా కాకుండా చెక్‌పోస్టులను ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అందచేసిన 48 గంటల్లో డబ్బులను రైతుల బ్యాంక్ ఖాతాల్లో క్రెడిట్ అయ్యేలా చూడాలన్నారు. ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ రైతులక ఇబ్బందులు కల్గకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో రెవిన్యూ అధనపు కలెక్టర్ మాధురి, ట్రైనీ కలెక్టర్ మనోజ్, డిఆర్‌డిఏ పిడి జ్యోతి, జిల్వా వ్యవసాయ అధికారి శివప్రసాద్, డిఎం సివిల్ సప్లై కొండలరావు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు సేవలను అందించిన వ్యక్తి గడ్డం వెంకటస్వామి

### -జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు



గడ్డం వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**మెదక్ మున్సిపాలిటీ, అక్టోబర్ 5 ప్రభాతవార్త:** పేద ప్రజలకు, బడుగు బలహీన వర్గాలకు తన సేవలను అందించిన వ్యక్తి గడ్డం వెంకటస్వామి అని జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం మాజీ కేంద్ర మంత్రి, పార్లమెంట్ సభ్యులు గడ్డం వెంకటస్వామి 95వ జయంతి వేడుకలను జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో గడ్డం వెంకట స్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడ్డం వెంకటస్వామి ఎమ్మెల్యేగా, ఎంపీగా, కేంద్ర మంత్రిగా అనేక హోదాలలో పనిచేస్తూ పేద ప్రజలకు, బడుగు బలహీన వర్గాలకు తన సేవలను అందించారని, ముఖ్యంగా పేదలకు ఇళ్ల స్థలాల కోసం ప్రభుత్వ భూములు ఇప్పించడానికి కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల అధికారి వై. దామోదర్ రెడ్డి, బీసీ సంక్షేమ అధికారి నాగరాజు, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నరేందర్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# గడ్డం వెంకటస్వామి సేవలు మరువలేనివి

### -మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి

**అమీన్‌పూర్, అక్టోబర్ 5 ప్రభాతవార్త:**
కేంద్ర మాజీ మంత్రి స్వర్గీయ గడ్డం వెంకటస్వామి తెలంగాణ కోసం చేసిన సేవలు మరువలేనివని అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి అన్నారు. శనివారం గడ్డం వెంకటస్వామి జయంతి సందర్భంగా అమీన్‌పూర్ మున్సిపల్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమకారుడిగా, సంగిరేణి బాంధవుడిగా, కార్మిక పక్షపాతిగా గడ్డం వెంకటస్వామి అనలేని సేవలు అందించారని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌వో మధుసూదన్‌రెడ్డి, సీనియర్ నాయకులు కొండకల్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# కుటుంబ వివరాలను జాగ్రత్తగా నమోదు చేయాలి



ఫొటో/సిద్దిపేట-:ఫ్యామిలీ డిజిటల్ కార్డు తయారీ జాబితాను పరిశీలిస్తున్న దృశ్యం



ఇసోజిపేటలో డిజిటల్ సర్వేను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**
ప్రజలకు ఎన్నో విధాలుగా లబ్ది చేకూర్చే ఫ్యామిలీ డిజిటల్ కార్డు తయారీకి అధికారులు తయారు చేస్తున్న జాబితా ఎలాంటి తప్పులు తావు లేకుండా ఏ ఒక్క వ్యక్తి కూడా మరిచిపోకుండా కుటుంబ వివరాలను జాగ్రత్తగా నమోదు చేయాలని రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక కార్యదర్శి దాసరి హరిచందన అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీలో 34వ వార్డు పారుపల్లి వీధిలోఫ్యామిలీ డిజిటల్ కార్డుల కోసం అధికారులు నిర్వహిస్తున్న కుటంబ వివరాల నమోదు కార్యక్రమాన్ని అమె జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరితో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సర్వేలో కుటుంబంలోని కుదిరితేనే సభ్యుల పాస్ ఫోటోను తీసుకోవాలన్నారు. కొన్ని కుటుంబాలకు ఒకటి కంటే ఎక్కువ ఇండ్లు ఉన్న యెడల వారినే అందులో ఒకటి ప్రస్తుత ఇంకోటి మార్చిన అడ్రస్ అని రాసు కోవాలని వారు ఎంపిక చేసుకున్న దాని ప్రకారమే కార్డు మంజూరు ఉంటుందన్నారు.సర్వే అత్యంత పారదర్శకతతో వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మినర్వా హోటల్‌లో ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వేపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో రెవెన్యూ, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**పుల్‌కల్ మండలంలో...**

**పుల్‌కల్, అక్టోంబరు 5, ప్రభాతవార్త:** ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వేలో క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలపై సమగ్ర అధ్యాయనం చేస్తామని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన మండలంలోని ఇసోజిపేటలో కొనసాగుతున్న డిజిటల్ సర్వేను శనివారం కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. అధికారులు ఇంటింటికి వెళ్లి చేస్తున్న సర్వే తీరు బాగుందని కలెక్టర్ కొనియాడారు. ఈ నెల 7వ తారీఖు వరకు సర్వే నిర్వహించి ప్రతి కుటుంబం సర్వే చేయాలన్నారు. గ్రామంలోని పలు ఇండ్లకు తాళాలు ఉన్నాయని, స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి గ్రామానికి పిలిచి సర్వే చేస్తున్నట్లు ఎంపిడిఓ ఆనందమేరీ కలెక్టర్‌కు వివరించారు. సర్వే నమోదులో తప్పులు దొర్లకుండా చూడాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. 90 మంది సభ్యులను కొత్తగా ఫ్యామిలి డిజిటల్ కార్డు సర్వేలో నమోదు చేసి 136 మందిని తొలగించామని అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకుపోయారు.

మృతి చెందిన, వివాహం జరిగి అత్తారింటికి వెళ్లిన వారిని తొలగించామన్నారు. కలెక్టర్ వెంట జిల్లా పంచాయితీ అధికారి సాయిబాబా, తహసీల్దార్ కృష్ణ, ఎంపిడిఓఆనందమేరీ, ఎంపిఓ శ్రీకాంత్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# దసరా నేపథ్యంలో గ్రామాలకు భారీగా తరలిన మద్యం!

## -వైన్స్‌ల నుంచే బెల్టుషాపులకు మద్యం సరఫరా

**జోగిపేట, అక్టోబర్05, ప్రభాతవార్త:**
రాష్ట్ర ప్రభుత్వం తాము అధికారంలోకి వస్తే గ్రామాల్లో బెల్టు షాపులను సంపూర్ణంగా కట్టడి చేస్తామని ఎన్నికల సమయంలో పటిష్ఠమైన హామీ ఇచ్చి, గ్రామాల్లోని మహిళలకు ఈ బెల్టు షాపుల నుంచి రక్షణ కల్పిస్తామని చెప్పినప్పటికీ ప్రస్తుతం ఆ పరిస్థితి ఏమాత్రం కనిపించటంలేదు. అధికారంలోకి వచ్చినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం బెల్టుషాపుల విషయంలో నామమాత్రపు చర్యలతో సరిపెడుతున్నారన్న విమర్శలు తలెత్తుతున్నాయి. జిల్లా వ్యాప్తంగా 101 వైన్స్‌లు ఉండగా, ఇప్పటివరకు గ్రామాల్లో 204 బెల్టు షాపులపై మాత్రమే బెల్టుషాపులపై కేసులు నమోదు చేశారు. ఇవికూడా ఆయా గ్రామాల్లోనుంచి ఫిర్యాదులు వస్తేనో లేక వైన్స్ సిండికేట్‌లు సూచించిన వారిపైతప్ప ఎక్సైజ్ అధికారులు తాము ప్రత్యేక చేసినవితప్ప ఎక్సైజ్ అధికారులు తమ చొరవతో చేసినవి కావన్నది సుస్పష్టం.

**నిబంధనలకు విరుద్ధంగా వైన్స్‌ల్లో అమ్మకాలు**

ఎక్సైజ్ నిబంధనలప్రకారం ఒక వ్యక్తికి ఒక కాటన్ బీరు, 6 ఫుల్‌బాటిళ్లకన్నా ఎక్కువగా అమ్మకూడదు. కానీ ఈ నిబంధన ఏ ఒక్కవైన్స్‌లోకూడా అమలు అవటంలేదన్నది వాస్తవం. అందులో భాగంగానే గ్రామాల్లో బెల్టుషాపులకు కాటన్లకొద్దీ బీర్లు, భారీ మొత్తంలో ఫుల్‌బాటిళ్ల విక్రయిస్తున్నారు. ఇవన్నీకూడా వైన్స్‌వద్ద ఉండే సిసి కెమెరాలను పరిశీలిస్తే ఇట్టే తెలిసిపోతుంది. కానీ ఇవన్నీ ఎక్సైజ్ అధికారులు పట్టించుకోరు. ఎందుకంటే వారికి కావాల్సింది ఏరకంగానైనా మద్యం అమ్మకాలు పెరగాల్సిందే. అందుకే ఎక్సైజ్ అధికారుల అండతోనే గ్రామాల్లో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు జరుగుతున్నాయి. మరీ విడ్డూరమేమిటంటే గ్రామాల్లో ఎక్సైజ్ అధికారులు బెల్టుషాపులపై దాడిచేస్తే తాము చూసుకుంటామని వైన్స్ యజమానులు బెల్టుషాపుల నిర్వహకులకు ధీమా ఇస్తున్నట్లు తెలుస్తుంది.

ఎక్సైజ్ నిబంధనల ప్రకారం గ్రామాల్లో మద్యం అమ్మకాలు చేసేవారిపై నామామాత్రంగా కేసులు నమోదవుతున్నాయి. అవికూడా తూతూమంత్రంగా అక్కడక్కడా మాత్రమే కేసులు చేస్తున్నారు. అయితే ఇక్కడ అసలు విషయం ఏమిటంటే నిబంధనలకు విరుద్ధంగా బెల్టుషాపులకు మద్యం అమ్మకాలు చేస్తున్న వైన్స్‌లపై చర్యలు ఎందుకు తీసుకోవటం లేదన్నది ప్రశ్నార్థకం. ముఖ్యంగా ఒక వ్యక్తికి ఒక కాటన్ బీరు, ఆరు ఫుల్ బాటిళ్లకన్నా ఎక్కువగా అమ్మకాలు వైన్స్ నిర్వహకులు చేయకూడదన్నది నిబంధన. మరి గ్రామాల్లో విచ్చలవిడిగా లభిస్తున్న మద్యం ఈ వైన్స్‌ల నుండే సరఫరా అవుతుంది. ఎక్సైజ్ అధికారులకు బెల్టుషాపులను కట్టడి చేయాలనే చిత్తశుద్ధి గనుక ఉంటే, గ్రామాల్లోని బెల్టుషాపులకు మద్యం ఏవైన్స్ నుంచి సరఫరా అవుతుంతో బార్‌కోడ్ ద్వారా గుర్తించి, సంబంధిత వైన్స్‌లపై కేసులు నమోదు చేయవచ్చు. కానీ ఇప్పటివరకు జిల్లాలో బెల్టుషాపులకు మద్యం అమ్మకాలు జరిపిన విషయంలో ఏ ఒక్క వైన్స్‌మీద కూడా కేసు నమోదైన పరిస్థితి లేదు. దీన్నిబట్టి ఎక్సైజ్ అధికారుల కనుసన్నల్లోనే గ్రామాల్లో బెల్టుషాపుల నిర్వహణ జరుగుతున్నదన్నది స్పష్టంగా తెలిసిపోతుంది.

**ఇకముందు వైన్స్ నిర్వహకులపై కూడా కేసులు చేస్తాం:**

**అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ మనెమ్మ**

గ్రామాల్లో విచ్చలవిడిగా మద్యం విక్రయాలు జరగటం, కేవటం గ్రామాల్లోని బెల్టు షాపులపైన మాత్రమే కేసులు చేయటంతో సరిపెడుతూ, వారికి మద్యం సరఫరా చేస్తున్న వైన్స్ యజమానులపై ఎందుకు కేసులు నమోదు చేయటం లేదనే విషయమై జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ మనెమ్మను వివరణ కోరగా ఇకముందు గ్రామాల్లోని బెల్టు షాపులకు మద్యం విక్రయాలు చేసే వైన్స్‌లపై కూడా తప్పనిసరిగా కేసులు నమోదు చేస్తామని ఆమె తెలిపారు.

# ఆయిల్ ఫామ్ సాగుతో రైతుల ఆదాయం పెంపు



రైతులకు అవగాహన కల్పిస్తున్న జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ప్రతాప్‌సింగ్

### -జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ప్రతాప్‌సింగ్

**రామాయంపేట మున్సిపాలిటీ, అక్టోబర్ 5, ప్రభాతవార్త :**
ఆయిల్ ఫామ్ సాగుతో రైతుల ఆదాయం పెరుగుతుందని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ప్రతాప్‌సింగ్ రైతులకు సూచించారు. శనివారం నాడు రామాయంపేట మున్సిపాలిటీలోని రైతువేదికలో ఆయిల్ ఫామ్ సాగుపై రామాయంపేట వ్యవసాయ డివిజన్ రైతులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన ప్రతాప్‌సింగ్ రైతులకు పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వరి, మొక్కజొన్న, పత్తి పంటలలో స్వల్పకాలికంగా ఆదాయాన్ని పొందుతున్నప్పటికీ దీరఘకాలికంగా రైతుల ఆదాయం పెరగాలంటే తప్పనిసరిగా ఆయిల్ ఫామ్ సాగుతోనే సాధ్యమని తెలిపారు. ముఖ్యంగా వరి, మొక్కజొన్న ఇతల ఆరుతడి పంటలతకు కోతులు, అడవి పందులు, వన్యమృగాల బిడదా ఎక్కువగా ఉండటంతో పాటుగా నీటిని ఎక్కువగా వినియోగిస్తాయి, వీటిని అధిగమించడానికి ఆయిల్ ఫామ్ సాగు ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు. ఆయిల్ ఫామ్ పంటలను కోతులు, అడవిపందులు ముట్టవన్నారు. ఒక ఎకరా వరి పండించడానికి సరిపోవు నీటితో 5 ఎకరాల ఆయిల్ ఫామ్ సాగు చేయవచ్చని, దేశంలోనే ఏ పంటకు లేనటువంటి చట్టబద్దత ఆయిల్ ఫామ్ పంటకు కల్పించబడిందని ఈ చట్టం ద్వారా ప్రభుత్వం నిర్దేశించిన కంపెనీల ద్వారా పండించిన ఆయిల ఫామ్ దిగుబడులను సంబంధిత కంపెనీలు నేరుగా రైతు వద్ద కొనుగోలు చేస్తారని ఇతల స్వల్పకాలిక పంటలతో పోలిస్తే ఆయిల్‌ఫాం పంట ద్వారా సంవత్సరానికి రెట్టింపు ఆదాయం పొందవచ్చని, జిల్లా వ్యాప్తంగా 2000 ఎకరాల్లో సాగు చేయాలని ప్రణాళిక చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటికరకు 78 మంది రైతులు 336 ఎకరాల్లో సాగు చేపట్టడం జరిగిందని, ఈపంట సాగు కోసం డ్రిప్పు సాగు విధానం కోసం ప్రభుత్వం సబ్సిడీ అందజేస్తుందని అదే విధంగా మొక్కల కొనుగోలుకు నిర్వహణకు కూడా సుమారుగా 26450 ఎకరాకు అందజేస్తుందని తెలిపారు. ఈ పంట ద్వారా రైతుకు ఖర్చులు పోగా ఎకరాకు సంవత్సరానికి 1,20,000 రూపాయల ఆదాయం వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ పంట మన ప్రాంతంలో కొత్తగా సాగు చేస్తున్నారు కాబట్టి రైతుల యొక్క సందేహాలను నివృత్తి చేయడానికి వ్యవసాయ శాఖ మరియు ఉద్యానశాఖ కలిసి వివిధ రైతు వేదికల్లో జిల్లా వ్యాప్తంగా అవగాహన సదస్సులు నిర్వహించి రైతులకు ఆయిల్ ఫామ్ పంటపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తున్నామని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అధిక విస్తీర్ణంలో ఆయిల్‌ఫామ్ పంట సాగు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి సహాయ వ్యవసాయ సంచాలకులు రాజ్‌నారాయణ, నిజాంపేట మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి, లీవ్ ఫామ్ రిసోర్సెస్ కంపెనీ ప్రతినిధి శ్రీకృష్ణతోపాటు రామాయంపేట వ్యవసాయ డివిజన్ పరిధిలో గల వివిధ క్లస్టర్లకు సంబంధించిన వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో సమర్థవంతంగా కుటుంబ డిజిటల్ కార్డుల సర్వే



కుటంబ డిజిటల్ కార్డుల సర్వేను పరిశీలిస్తున్న ప్రత్యేక అధికారి డాకర్ సర్వే సంగీత సత్యనారాయణ

### -ముఖ్యమంత్రి కార్యాలయ ప్రత్యేక అధికారి డాకర్ సర్వే సంగీత సత్యనారాయణ

**సంగారెడ్డి బ్యూరో, అక్టోబర్ 5 ప్రభాతవార్త:**
జిల్లాలోని రెండు నియోజకవర్గాల్లో ఎంపిక చేసిన గ్రామాల్లో పైలట్ ప్రాజెక్టుగా చేపట్టిన కుటంబ డిజిటల్ కార్డుల సర్వే ప్రక్రియను అధికారులు సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని ముఖ్యమంత్రి కార్యాలయ ప్రత్యేక అధికారి డాకర్ సర్వే సంగీత సత్యనారాయణ తెలిపారు. శనివారం మెదక్ పట్టణంలోని 20వ వార్డులో డిజిటల్ హెల్త్ కార్డుల సర్వేను అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లుతో కలిసి ప్రత్యేక అధికారి డాక్టర్ సర్వే సంగీత సత్యనారాయణ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ప్రత్యేకాధికారి మాట్లాడుతూ అక్టోబర్ 3 నుంచి 7 వరకు అయిదు రోజుల పాటు జరిగే ఈ సర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో అధికారులు ప్రతి ఇంటికి వెళ్లి ఆయా కుటంబాల సమగ్ర వివరాలను సేకరించి సరైన విధంగా నమోదు చేయాలని సూచించగా, అధికారులు సమర్థవంగా, బాధ్యతాయుతంగా చేస్తున్నారన్నారు. ఈ సర్వే కోసం క్షేత్రస్థాయిలో నోడల్ అధికారులను, సమన్వయ అధికారులను, వివిధ శాఖల అధికారులతో బృందాలను కలెక్టర్ నియమించారన్నారు. ఈ మేరకు సంబంధించి కుటుంబాల్లో సర్వే తుది దశకు చేరుకుంటుందని, సర్వే పూర్తయిన తరవాత ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు సర్వే వివరాలు నమోదు అయ్యాయా, లేదా అని ప్రతి కుటుంబం వివరాలను ఒకటికి రెండు సార్లు చెక్ చేసుకోవాలన్నారు. ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా నమోదు వివరాలు పక్కాగా ఉన్న తరువాతే పంపించాలని అధికారులను ఆదేశించారు. సర్వేను ఎంత బాధ్యతగా, వేగవంతంగా చేస్తున్నారో అదేవిధంగా ఎంపిక చేసిన ప్రతి కుటుంబం వివరాలను కూడా అంతే బాధ్యతగా, పక్కాగా చెక్ చేయాలన్నారు. సర్వేకి సహకరిస్తున్న స్థానిక ప్రజాప్రతినిధులకు, ప్రజలకు డాక్టర్ సర్వే సంగీత సత్యనారాయణ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమాదేవి, తహశీల్దార్ లక్ష్మణ్ బాబు, డిస్ట్రిక్ మేనేజర్ సందీప్, సర్వే బృంద సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు జలమయమైన కాలనీలు, పంటలు



నీట మునిగిన చెరుకు పంట దృశ్యం



పట్టణ శివారులోని ఇంద్రప్రస్థ సమీపంలో చెరువులను తలపిస్తున్న వెంచర్లు

**జహీరాబాద్, అక్టోబరు 5, ప్రభాతవార్త:** భారీ వర్షాలకు పంటలు, కాలనీలు జలమయం కావడంతో అటు అన్నదాతలు, ఇటు ప్రజలు ఆగమగం అవుతూ అయోమయానికి గురవుతున్నారు. జహీరాబాద్ పట్టణంతో పాటు మొగుడంపల్లి మండలంలో శుక్రవారం రాత్రికి కురిసిన భారీ వర్షానికి పట్టణంలోని కాలనీలు, గ్రామాల్లో రైతులు సాగు చేస్తున్న పంటలు నీటిపాలయ్యాయి. పట్టణ శివారులోని ఇంద్రప్రస్థ, వసంత విహార్, ఎస్‌కే వెంచర్, మిర్చి వెంచర్ తదితర కొత్త వెంచర్లలోకి వరద నీరు చేరడంతో వెంచర్లు చెరవులును తలపిస్తున్నాయి. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో పంట పొలాల్లోకి వరద నీరు చేరడంతో పంటలకు నష్టం వాటిల్లింది. జహీరాబాద్ మండలంలోని నారింజ వాగు పొంగిపొర్లుతోంది. కాలనీల్లో చేరిన నీటిని అధికారులు స్పందించి సహాయక చర్యలు తీసుకోవాలని ప్రజలు వినతి చేస్తున్నారు.

# ఆశా కార్యకర్తల డిమాండ్లను పరిష్కరించాలి

### మున్సిపల్ చైర్మన్ మంజులరాజనర్సు



బతుకమ్మ ఆడుతూ నిరసన తెలుపుతున్న ఆశ కార్యకర్తలు

**సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 5, ప్రభాతవార్త :**
ఎన్నికలకు ముందు అశ కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అన్ని హామీలను తూచా తప్పకుండా నెరవేర్చాల్సిందేనని మున్సిపల్ చైర్మన్ కడవేర్గు మంజుల రాజనర్సు అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో బిఆర్‌టియు అధ్వర్యంలో అశ కార్యకర్తలు తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శనివారం బతుకమ్మ అడుతూ నిరసన తెలిపారు.గంగమ్మ దేవాలయం నుంచి కోమటిచెరువు కట్ట వరకు ర్యాలీగా వచ్చి అశ కార్యకర్తలు బతుకమ్మ అడారు.ఈ సందర్భంగా ఆశ కార్యకర్తల నిరసనకు మున్సిపల్ చైర్మన్ మంజుల రాజనర్సు సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. ఆశ కార్యకర్తలకు రూ.2 వేలు ఉన్న గౌరవ వేతానాన్ని రూ.9 వేలకు పెంచిన ఘనత మాజీ సిఎం కెసిఆర్‌కే దక్కుతందన్నారు. అశ కార్యకర్తలకు నెలకు రూ.18 వేల గౌరవ వేతనం చెల్లించాలన్నారు. ప్రతి ఆశ కార్యకర్తకు రెండు డెలవరీ కేసులు తేవాలని ఇచ్చిన ఆదేశాలను వెనక్కు తీసుకోవాలన్నారు. ప్రతి ఆశ కార్యకర్తకు ఆరోగ్యభీమా సౌకర్యం కల్పించాలన్నారు. ఆశ కార్యకర్తల సమస్యలను పరిష్కరించడంలో ఏమాత్రం నిర్లక్ష్యం చేసిన బిఆర్‌టియు ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు మంచే నర్సింలు, పిండి అరవింద్, శోభన్, బండారి నర్సింలు, బాలు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆర్డీఓ కార్యాలయంలో అందజేశారు.

## తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండగ



బతుకమ్మ ఆడుతున్న దృశ్యం

**కోహెడ, అక్టోబర్ 5, ప్రభాతవార్త :**
తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండగాని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవీందర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల కోహెడలో శనివారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రకృతిలో లభించే తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి తెలంగాణ అడపడుచులు అనందంగా జరుపుకునే పండగ అన్నారు. తహశీల్దార్ సురేఖ మాట్లాడుతూ బతుకమ్మ, దసరా పండుగలను ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలన్నారు. విద్యార్థులు మంచి ఫలితాలను సాధించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ అధికారి వడ్డెపల్లి రాజమౌళి, అధ్యాపకులు కె. యాదగిరి, రజిత, నీరజ, సుజాత, రాజేశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్, వెంకటరెడ్డి, అశోక్, సీతారామయ్య, నరేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

### రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేయాలి : : మల్లారెడ్డి

**కొమురవెల్లి, అక్టోబర్ 5, ప్రభాతవార్త :**కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన మాట ప్రకారం పూర్తి స్థాయిలో రూ. 2 లక్షల రుణమాఫీ చేయాలని ఇప్పటీ వరకు 40 శాతం మాత్రమే రుణ మాఫీ చేశారని రుణ మాఫీ చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమవుతుందని సీపీఎం జిల్లా కార్యదర్శి అముదాల మల్లారెడ్డి అన్నారు. మండల పరిధిలోని రాంసాగర్ గ్రామ సీపీఎం మహాసభ శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం రైతులకు పూర్తి స్థాయిలో రూ. 2లక్షల రుణ మాఫీ చేయకుంటే రైతుల పక్షాన పోరాటం చేస్తామన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రెండు ప్రభుత్వాలు కార్పోరేట్ శక్తులకు అనుకూలమైన నిర్ణయాలు చేస్తూ పేదలను విస్మరిస్తున్నాయని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదన్నారు. అనంతరం నీల భిక్షపతి,తాడూరు నరేష్,తాడూరు కవితలను గ్రామ శాఖ కార్యదర్శులుగా మహాసభ ఎన్నుకుంది. కార్యక్రమంలో పార్టీ నాయకులు నీల భిక్షపతి, వేణుగోపాల్,శశధర్,సత్తిరెడ్డి,బద్దిపడగ కృష్ణారెడ్డి, తాడూరి రవీందర్, తేలు ఇస్తారి, శ్రీనివాస్, శోభ, తాడూరు మహేందర్,పరమేశ్వర్,కవిత, కల్లవ్వ, భారత్‌కుమార్, దువ్వల వెంకటయ్య, దాసరి మహేష్, చింతల శ్రీనివాస్, ప్రవీణ్ పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమంలో ముందగుడు..

## తాగునీటి సమస్యను తీర్చిన చైర్‌పర్సన్ లావణ్యదేవేందర్



నీటిసమస్యను పరిష్కరించిన చైర్‌పర్సన్ లావణ్యదేవేందర్‌యాదవ్

**కొత్తూర్,అక్టోబర్ 5, ప్రభాతవార్త :** ప్రజాసమస్యలను తీర్చడానికి నిరంతరం కృషి చేస్తామని మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్య దేవేందర్‌యాదవ్ అన్నారు. కొత్తూర్ పురపాలక పరిధిలోని కుమ్మరిగూడలో తాగునీటి సమస్య తీవ్రంగా ఎదురైంది. సీసీరోడ్డు నిర్మాణ పనుల సందర్భంగా మిషన్ భగీరథ నీటి పైప్‌లైన్ దెబ్బతినడంతో గ్రామ ప్రజలకు నీటి సమస్య మొదలైంది. ఈ విషయాన్ని గ్రామస్థులు స్థానిక కౌన్సిలర్ మాధవి గోపాల్‌గౌడ్ సహకారంతో మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లారు. గ్రామస్థుల సమస్యను పరిష్క రించేందుకు చైర్‌పర్సన్ లావణ్య దేవేందర్‌యాదవ్ వెంటనే శాశ్వతంగా నీటి సమస్యను పరిష్కరించడానికి గ్రామంలో బోరు తవ్వింపజేయాలని నిర్ణయించారు. సత్వరచర్యల్లో భాగంగా బోరు మోటర్ ఇంజన్ పంపిణీ చేసి బోరు తవ్వించి నీటి అందు బాటును పునరుద్ధరించారు. బోరు ద్వారా పుష్క లంగా నీరు లభించడంతో, మోటర్ పిట్టింగ్ ఏర్పాట్లు చేసి తాగునీటి సరఫరా చేసి సమస్యను పరిష్క రించారు. గ్రామ ప్రజలు తాగునీటి కోసం ఎదుర్కొంటున్న సమస్యను త్వరితగతిన పరిష్కరించి, దాహార్తి తీర్చిన మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్య దేవేందర్‌యాదవ్, కౌన్సిలర్ మాధవి గోపాల్‌గౌడ్ సేవలను గ్రామస్థులు ఎంతో ప్రశంసించారు. గ్రామానికి తక్షణ సహాయాన్ని అందించి నందుకు వారికి కాలనీవాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వైస్ చైర్మెన్ డోలి రవీందర్, కౌన్సిలర్లు పీర్ల గూడెం మాధవి గోపాల్‌గౌడ్, సోమ్లా నాయక్, బ్యాగరి ప్రసన్న లతయాదయ్య, వెంకటేష్ గౌడ్, కాలనీవాసులు ఉన్నారు.

## త్రాగునీటి సరఫరా నిర్వహణపై శిక్షణ

**ఆమనగల్లు, అక్టోబర్05, ప్రభాతవార్త:** ఆమనగల్లు మండల పరిధిలోని రాంనుంతల గేటు సమీపంలో గల రైతు వేదికలో పంచాయతీ త్రాగునీటి సరఫరా సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. సరఫరాలో అవలంబించవలసిన పద్దతులు, మెలుకువలపై వారికి వాటర్ గ్రిడ్ అధికారులు అవగాహన కల్పిస్తున్నారు. ఆమనగల్లు, కడ్తాల మండలాల పరిధిలోని పంచాయతీల నీటి సరఫరా సిబ్బంది శిక్షణలో పాల్గొన్నారు. పైప్ లైన్‌లు మరమ్మతులకు గురైతే తీసుకోవలసిన పద్దతులను వివరించారు. నీటి కాలుష్యం కాకుండా చర్యలను వివరించారు. డీఈఈలు రామకృష్ణ, సందీప్‌కుమార్, వాగ్దేవి, శరత్,శ్రావ్య, కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలలో బతుకమ్మ సంబురాలు



కళాశాలలో బతుకమ్మ సంబురాలు జరుపుకుంటున్న విద్యార్థులు, అధ్యాపకులు

**ఆమనగల్లు, అక్టోబర్05, ప్రభాతవార్త:** ఆమనగల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం బతుకమ్మ సంబురాలు ఘనంగా జరిగాయి. కళాశాల ప్రిన్సిపాల్ మాధవరావు, అధ్యక్షతన వేడుకలు జరగగా, విద్యార్థులు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి అందంగా తీర్చిదిద్దారు. బతుకమ్మ ఆటపాటలతో కళాశాల ప్రాంగణం సందడిగా మారి దద్దరిల్లింది. ప్రముఖ సంఘ సేవకులు పాపిశెట్టి కళ్యాణి రాము దంపతులు వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులతో కలిసి బతుకమ్మ ఆట ఆడి అలరించారు. అనంతరం విద్యార్థులు ర్యాలీ బయలుదేరి బతుకమ్మను స్థానిక సుర సముద్రంలో నిమజ్జనం చేశారు. కళాశాల పిన్సిపాల్ అధ్యాపకుల బృందం ఆకుల కృష్ణయ్య, గోపాల్, జైపాల్, పర్వతాలు, కృష్ణయ్య, వెంకటయ్య, కృష్ణయ్య, రవి, విష్ణు, లక్ష్మణ్, అలివేలు, నాగమణి, సంతోష్, శేఖర్, రాజు, కిరణ్, వేణు, సుశీలమ్మ ఉన్నారు.

## పర్యావరణ ప్రమదాన్ని నివారించడం కోసం హైడ్రా

### మాజీ ఎంపిపి రాచర్ల వెంకటేశ్వర్లు

**యాచారం అక్టోబరు5,ప్రభాతవార్త :** రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన హైడ్రా ఒక అద్భుతం బావితరాలకు భవిష్యత్తు అని యాచారం మండల మాజీ ఎంపిపి రాచర్ల వెంకటేశ్వర్లు అన్నారు.శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ...పూర్వం దేవతలు అమృతం కోసం తవ్వినప్పుడు ముందుగా విషం వచ్చిందని విషయాన్ని కంఠంలో దాచుకొని దేవానదేవతల కోసం పరమశివుడు (రేవంత్ రెడ్డి)అమృతాన్ని పంచి పెట్టారని అలాగే నేడు రాష్ట్రంలో పర్యావరణానికి పొంచి ఉన్న ప్రమాదాన్ని పసిగట్టి హైడ్రా ఆయుధంతో భవిష్యత్ తరాల వారికి హాని కలగకుండా దీక్షిత్ చేపట్టారని దీమా వ్యక్తం చేశారు.స్వలాభం కోసం ఇతరుల కోసం ఆర్థిక వనరుల కోసం చేసే వాటిని హేళన చేయొచ్చు కానీ మంచి కోసం హైడ్రా అమలు చేయడంలో సందేహించడం ఆరోపణలు చేయడం తగదని అన్నారు.హైడ్రా లాంటి కార్యక్రమం చేపట్టకపోతే భవిష్యత్ తరలా వారికి పర్యావరణంలో అతివృష్టి లాంటి వర్షాలు కురిసి పెను ప్రమాదం ఉందని భావించి దృఢ సంకల్ప దీక్షతో హైడ్రాను చేపట్టారని ధీమా వ్యక్తం చేశారు.వరుణుదేవుడు ఒక్కసారి భారీ వర్షం కురిస్తే నాళాలు చెరువు కుంటలు లేకపోవడంతో ఒక్కసారిగా హుస్సేన్ సాగర్ లాంటివి తెగిపోయే ఉపద్రవం ఉందని ముందే హెచ్చరికరలు వస్తున్న సందర్భంగా కాలువలు గుంటలను కబ్జాకోరాల నుండి రక్షించడం ఒక గొప్ప విషయం అన్నారు.పర్యావరణ పరిరక్షణ విషయంలో చిత్తశుద్ధితో ఉన్న రేవంత్ రెడ్డికి నూరు శాతం మంది హైడ్రాని వ్యతిరేకిస్తున్నారు.

## కొడంగల్‌లో ముమ్మరంగా వాహనాల తనిఖీలు



కొడంగల్ చౌరస్తాలో వాహనాల తనిఖీలు చేపడుతున్న పోలీసులు

**కొడంగల్,అక్టోబర్ 5 ప్రభాతవార్త :** కొడంగల్ అంబేద్కర్ చౌరస్తాతో పాటు చిట్లపల్లి టోల్‌ప్లాజా సమీపంలో శనివారం సాయంత్రం పోలీసులు వాహనాల తనిఖీలు చేపట్టారు.సీఐ శ్రీధర్‌రెడ్డి అధ్వర్యంలో కొడంగల్, బొంరాస్‌పేట్, దౌల్తాబాద్ ఎస్సైలు సత్యనారాయణ, రవిగౌడ్, అబ్దుల్ రవూఫ్ పోలీసు సిబ బ్బందితో కలిసి అకస్మిక తనిఖీలు చేపట్టారు. అటువైపుగా వెళ్తున్న ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనికీలు చేపట్టారు .నెంబర్‌ప్లేట్ 40 వాహనాలను సీజ్ చేశారు.ఈ సందర్బంగా సీఐ శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతు ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని లేని పక్షంలో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ద్విచక్ర వాహనదారులు ప్రయాణ సమయంలో హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని,అలాగే వాహనాలకు సంబంధించిన అన్ని దృవపత్రాలను కలిగి ఉండాలని సూచించారు.డాక్యుమెంట్ లేని వాహనాలు నడపరాదని, నిబంధనలకు విరుద్దంగా వ్యవహరిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.ఎట్టి పరిస్థితుల్లో నెంబర్ ప్లేట్ లేకుండా వాహనం బయటకు రాకూడదని,ఒకవేళ నెంబర్‌ప్లేట్ లేకుండా వాహనం నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పద్మశాలి పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేత

**సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 5, ప్రభాతవార్త :**

జిల్లా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో టెన్త్, ఇంటర్, డిగ్రీ, వృత్తి విద్యా కోర్సులు చదువుతున్న పద్మశాలి 16 మంది విద్యార్థులకు శనివారం జిల్లా కేంద్రంలోని పోప భవనంలో రూ.10 వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. చదువుల్లో ముందజలో ఉన్న పద్మశాలి పేద విద్యార్థులను జిల్లా స్థాయి కమిటీ ద్వారా ఎంపిక చేసి వారు ఉన్నత చదువులు చదవడానికి ఆర్థిక సహాయం అందించారు. ఆర్థిక సహాయం అందిండచానికి చక్రపాణి,మామిడాల బాలకృష్ణ తదితరులు సహకరించారు. కార్యక్రమంలో జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు డాక్టర్ కస్తూరి సతీష్, ముదిగొండ శ్రీనివాస్, జోగు బిక్షపతి, జోగు వెంకటేశ్వర్లు, శ్రీశైలం, సునీత,అనసూయ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతి నక్షత్ర ఉత్సవం

**సిద్దిపేట రూరల్, అక్టోబర్ 5, ప్రభాతవార్త :** మండల పరిధిలోని పుల్లూరు స్వయంభూ లక్ష్మీ నరసింహ స్వామి క్షేత్రంలో స్వాతి నక్షత్ర ఉత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. నరసింహ స్వామి జన్మనక్షత్రమైన స్వాతి నక్షత్రం రోజున ప్రతినెలా పుల్లూరు స్వయంభూ లక్ష్మీ నరసింహ స్వామి క్షేత్రంలో స్వాతి నక్షత్రం ఉత్సవంగా ఘనంగా నిర్వహిస్తారు. అందులో భాగంగా స్వయంభూ నరసింహ స్వామి మూర్తికి దేవాలయ వంశ పారంపర్య అర్చకులు కలకుంట్ల రంగాచార్య, పొడిచేటి రామకృష్ణమా చార్య, విజయ్,జయంత్‌సాయి, కలకుంట్ల నచికేతల ఆధ్వర్యంలో పంచామృతాలతో నవకళశ అభిషేకం శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం దేవాలయం ఆవరణలో సుదర్శన నరసింహ హోమం వైభవంగా వేదమంత్రాల మధ్య నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గడ్డం తిరుపతిరెడ్డి, ఒగ్గు మురళి, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ప్రతి నెలా చివరి వారంలో స్వాతి నక్షత ఉత్సవంలో అభిషేకం,నరసింహ హోమంలో దంపతులు ఎవరైనా కూర్చోవచ్చునని కలకంట్ల రంగాచార్య తెలిపారు.

## కన్నుల పండుగగా నవరాత్రి ఉత్సవాలు



పూజలు చేస్తున్న పాపిశెట్టి రాముదంపతులు, అధ్యక్షుడు మొక్తాల వెంకటయ్య

**ఆమనగల్లు, అక్టోబర్05, ప్రభాతవార్త:** దసరా పండగ పురస్కరించుకుని నిర్వహిస్తున్న దేవినవరాత్రి ఉత్సవాలు ఆమనగల్లు పట్టణంతోపాటు పలు గ్రామాలలో అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. పట్టణంలోని పురాతనశివాలయం, శ్రీకన్యకపరమేశ్వరి దేవాలయం,వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం,మార్కెండేయదేవాలయం,కట్టమైసమ్మదేవాలయం, శ్రీనివాసకాలనీలో దేవినవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు.

**శ్రీకన్యకపరమ్వేరి ఆలయంలో..**

పట్టణంలోని శ్రీకన్యకపరమేశ్వరి ఆలయంలో జరుగుతున్న దేవిశరన్నవ రాత్రిఉత్సవాల సంధర్బంగా మూడవరోజు దుర్గామాత భక్తులకు అన్న పూర్ణదేవి అవతారంలో దర్శనం ఇచ్చింది. ఆలయంలో హోమం పూజలు నిర్వహించారు. జాతీయఓబీసీ కమీషన్ మాజీ సభ్యుడు, బీజేపీ నేత తల్లోజు ఆచారి, ఏఎంసీ మాజీ ఉపాధ్యక్షుడు గుర్రం కేశవులు అమ్మ వారిని దర్శించుకున్నారు. ఆలయఅభివృద్ది కమిటీ అధ్యక్షుడు వీరబొమ్మ రాం మోహన్ ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీ సభ్యులు ఆలయ మర్యాదలతో ఆచారిని సత్కరించారు.మెండెం చంద్రశేఖర్, గాదె శివకుమార్, కర్నాటి కృష్ణయ్య తోపాటు బికుమాండ్ల పాండయ్య, బికుమాండ్ల రంగయ్య గుప్త,సామల కృష్ణయ్య, నటరాజ్ యాదయ్యగుప్త, పాపిశెట్టి రాము, బికుమాండ్ల శ్రీనివాస్, కండెలింగయ్య, బికుమాండ్ల నర్సి ంహ్మగుప్త, కండె సుమన్, బికుమాండ్ల ప్రదీప్, విడియాల ఆనంద్, బికు మాండ్లసుధాకర్, కండె సాయి, మేడిశెట్టి శ్రీధర్, సామల శ్రీనివాస్, అర్థంలక్ష్మయ్య, నర్సింహ్మ ఉన్నారు. మార్కెండేయదేవాలయ ఉత్సవాల్లో అధ్య క్షుడు ఎంగలి బాలకృష్ణ, అప్పం శ్రీనివాస్, గాజుల సత్య నారాయణ, భీమ నపల్లి దుర్గ య్య, గాజుల శ్రీనివాస్, పాలాది శ్రీనివాస్, ఎంగలి రఘు, ఎంగలి ప్రసాద్, చెరుకు రవి,గుర్రం కేశవులు, మామా డిశెట్టి రవి ఉన్నా రు. స్థానికసురసముద్రం చెరువుకట్టపైగల కట్టమైసమ్మ దేవాలయంలో జరిగిన దేవినవరాత్రి ఉత్సవాలకు ప్రముఖసంఘసేవకులు పాపిశెట్టి కుమారస్వామి కుటుంబ సభ్యులు, కళ్యాణిరాము, శ్వేతఅరవింద్ దంపతులు హాజరై పూజలు చేశారు.

## ఉద్దెమర్రి శివాలయంలో జరిగిన చండి హోమం పూజలు



ఉద్దెమర్రిలోని శివాలయంలో జరిగిన ఛండి హోమం పూజల దృశ్యం

**శామీర్‌పేట, అక్టోబరు5,ప్రభాతవార్త :** ఉద్దెమర్రిలోని శ్రీవిష్ణు శివాలయంలో ఛండిహోమం పూజలు ఘనంగ జరిగాయి. శనివారం మూడుచింతలపల్లి మండలంలోని ఉద్దెమర్రిలోని శ్రీవిష్ణు,శివాలయంలో ఛండిహోమం పూజలు ఘనంగ నిర్వహించటం జరిగింది.దేవిశరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయకమిటీ చైర్మన్ ఆడెపు ఉమామహేశ్వరి ఆధ్వర్యంలో ఆలయంలో ఛండి హోమం పూజలు జరిగాయి. ఛండి మాత ప్రచండశక్తి అని, భూగ్రహంపైనే కాకుండ విశ్వంతారాళని, సృష్టి జరగటానికి ఆది వృద్ధి చెందటానికి, తిరిగిలయం కావటానికి అవసరమైన శక్తి అంతఅమ్మ వారిలోను ఉందని, అమ్మవారు ఆదిశక్తి, పరాశక్తి, జ్ఞానశక్తి, ఇచ్ఛాశక్తి, క్రియాశక్తి, కుండలిని శక్తి అని అందుకే ఆమెకు అంత ప్రాధాన్యత ఉంటుందని, లోకరక్షకులైన అమ్మవారి స్వరూపాల్లో చండి ఒకటి అని అన్నారు. లోక కల్యాణం కోసం, విశేషకార్యసిద్ధికి సకలచరాచర జగత్తుసృష్టికి, స్థితికి, లయకు మూలకారణమైన జగన్మాతను ఆరాధించటం అనాధిగ వస్తుందని అన్నా రు. చండిహోమంలో పాల్గొన్న వారికి ఆర్థిక, మానసిక, విద్య, వైద్య, వివాహసంతానం బాధల నుంచి విముక్తి పొందగలుగుతారని అన్నారు. అద్భుతమైనటు వంటి చంఢీ హోమం చేయటం ద్వారా విశేష మైన ఫలితాన్ని పొందవచ్చని పండితులు పేర్కొన్నారు.సైనిక్‌పూర్ ప్రాంతానికి చెందిన యూసుఫ్ (ముస్లీం సోద రుడు) అన్న దాన కార్యక్రమాన్ని నిర్వహించటం జరిగింద న్నారు. ఈ ఛండీహోమం సందర్బంగా చైర్మన్‌తో పాటు ఆలయ కమిటీ సభ్యులు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## కళాశాల స్టాఫ్ సెక్రటరీగా సత్యనారాయణ

**హుస్నాబాద్‌టౌన్,అక్టోబరు05,ప్రభాతవార్త**

హుస్నాబాద్‌లోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల స్టాఫ్ సెక్రటరీగా ఆంగ్ల అధ్యాపకులు సుధగోని సత్యనారాయణతో పాటు కోశాధికారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ చెన్నూరు గంగాధర్ ప్రకటించారు.శనివారం రోజున కళాశాలలో జరిగిన సమావేశంలో కళాశాల స్టాఫ్ సెక్రటరీతో పాటు కోశాధికారిగా పొలిటికల్ సైన్స్ అధ్యాపకులు వి.రంజిత్‌లను ఎన్నికైనట్లు సూచించారు.కళాశాలలో విద్యార్థులకు మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు ప్రిన్సిపాల్ గంగాధర్ రూ 5వేల విరాళం ఇవ్వగా సిబ్బంది అంతా కలసి 22వేల 500లు విరాళాలు అందజేశారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కళాశాల అభివృద్ధి,విద్యార్థుల సౌకర్యాల కోసం సిబ్బంది విరాళాలు ఇవ్వడం సంతోషకరమైన విషయమన్నారు.విద్యార్థులలో క్రమశిక్షణ నింపేందుకు అధ్యాపకులు కీలకపాత్ర పోషించాలన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఎస్ఎస్ రాజు,వి సదాశివ్,ఎల్లయ్య, విద్యాసాగర్,వాల్య, వెంకటముత్యం, చంద్రమోహన్, టి రణధీర్‌కుమార్, రాజిరెడ్డి,అశోక్,వాసవి, మమత, వెంకటేష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మూఢనమ్మకాల నిర్మూళన చట్టాన్ని తీసుక రావాలి

**సిద్దిపేట రూరల్, అక్టోబర్ 5, ప్రభాతవార్త :** మెదక్ జిల్లా రామాయంపేట మండలం కాట్రియాల గ్రామంలో మంత్రాలనెపంతో వృద్ధురాలిని తీవ్రంగా కొట్టి పెట్రోల్ పోసి తగలబెట్టడన్ని జనవిజ్ఞాన వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు మెలుగు బాలరాజు తీవ్రంగా ఖండించారు. సిద్దిపేటలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వెలుగుతున్న భారతంలో మూఢనమ్మకాలు రగులుతున్నాయన్నారు. శాస్త్రీయ అలోచన విధానాన్ని పెంపొందించే విధంగా విద్యా వ్యవస్థలో మార్పు రావాలన్నారు. మూఢనమ్మకాల నిర్మూళన చట్టాన్ని తీసుక రావాలని జనవిజ్ఞాన వేదిక పలుమార్లు విజ్ఞప్తి చేసిన చట్టాన్ని తీసుకరావడం లేదన్నారు. సోషల్ మీడియాలో మూఢనమ్మకాల వ్యాప్తిని అరికట్టాలన్నారు. సమావేశంలో జిల్లా కోశాధికారి అజీజ్, ప్రధాన కార్యదర్శి కె.కనకరాజు, సభ్యులు కిషన్, శేఖర్,నర్సింలు,గిరిలు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్‌రెడ్డిని కలిసిన చకద్రర్‌గౌడ్

**సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 5, ప్రభాతవార్త :** సిఎం ఎనుముల రేవంత్‌రెడ్డిని శనివారం సిద్దిపేటకు చెందిన ఫార్మర్ ఫస్ట్ ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదగోని చక్రధర్‌గౌడ్ హైదారాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు సమస్యలను గాదగోని చక్రధర్‌గౌడ్ సిఎం రేవంత్‌రెడ్డికి దృష్టికి తీసుకెళ్లారు. సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ పరిస్థితిపై ఆరా తీశారు.

## మధుసూదన్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన అనిల్‌రెడ్డి

**వర్గల్, అక్టోబర్ 5 (ప్రభాతవార్త):** తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద మార్కెట్ అయిన గడ్డి అన్నారం వ్యవసాయ (పండ్ల) మార్కెట్ చైర్‌పర్సన్‌గా నూతనంగా ఎన్నికై శనివారం ప్రమాణస్వీకారం చేసిన చిలుక మధుసూదన్‌రెడ్డిని జిల్లా యువజన కాంగ్రెస్ అభ్యర్థి అనిల్‌రెడ్డి కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు పిట్ల రాజు, నందకుమార్, అర్జున్, శేఖర్ తదితరులు ఉన్నారు.

## విటమిన్ డి ఎంతో అవసరం

### శ్రీసాయి మల్టీ స్పెషాలిటీ క్లినిక్ మేనేజింగ్ డైరెక్టర్ నాగుల రాజ్‌కుమార్

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (అక్టోబరు 05) :** నేటి కాలంలో చాలా మందిలో విటమిన్ డి స్థాయి సాధారణం కంటే తక్కువగా ఉంటుందని, సూర్యరశ్మికి తగినంతగా బహిర్గతం కానపుడు, ప్రత్యేకించి తగినంత అతినీలలోహిత కిరణాలతో సూర్యరశ్మిని కలిగివున్న వ్యక్తులలో ఇది సాధారణంగా సంభవిస్తుందని షాద్‌నగర్ శ్రీ మల్టీ స్పెషాలిటీ క్లినిక్ మేనేజింగ్ డైరెక్టర్, డాక్టర్ నాగుల రాజ్ కుమార్ తెలిపారు. శనివారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మార్నింగ్ వాక్, యోగ అభ్యాసకులు పలువురికి డి విటమిన్ మాత్రలను ఉచితంగా అందజేశారు. పతంజలి యోగ గురువు రామచంద్ర ఆధ్వర్యంలో చేపట్టిన ో రాజ్‌కుమార్ మాట్లాడుతూ విటమిన్ డి లోపం వల్ల రోగనిరోధక శక్తి లోపిస్తుందని, వైరల్ ఫీవర్, క్యాన్సర్ లాంటివి దరిచేరవని సూచించారు. డి లోపం ఎముక ఖనిజీకరణను బలహీన పరుస్తుందని ఇది పిల్లలలో రికెట్స్ లాంటి ఎముకలను మృదువుగా చేసే వ్యాధులకు దారితీస్తుందని, ఇది పెద్దవారిలో అస్థియోమలాసియా మరియు ఎముకల వ్యాధిని మరింత తీవ్రతరం చేస్తుందని, ఎముక పగుళ్ల ప్రమాదాన్ని పెంచుతుందని, కండరాల బలహీనత కూడా విటమిన్ డి లోపం ద్వారా సంభవిస్తుందని వివరించారు. బుచ్చిబాబు, పలబట్ల శివకుమార్, ప్రవీణ్, మల్లేష్ గౌడ్, జర్నలిస్టులు మశ్చిందర్ గౌడ్, ఆంజనేయులు, శ్రీనివాస్, అడ్వకేట్ గంధం సురేందర్ పాల్గొన్నారు.

## ఆకలికి అన్నం... సేవకు పరమార్థం



పది రూపాయల భోజన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శంకర్

**షాద్‌నగర్, ప్రభాతవార్త,(అక్టోబరు05) :** సరైన సమయానికి నిరుపేదలకు ఆకలికి అన్నం అందించడం సేవకు పరమార్థమని, ఉపాధ్యాయ సేవా వారధి సంస్థ ఆధ్వర్యంలో పది రూపాయలకే గత రెండు సంవత్సరాలుగా భోజనాన్ని అందించడం అద్వితీయమని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కొనియాడారు. షాద్‌నగర్ పట్టణంలోని ఉపాధ్యాయ సేవా వారధి ఆధ్వర్యంలో చేపట్టిన ద్వితీయ వార్షికోత్సవం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదల ఆకలిని తీర్చేందుకు ఉపాధ్యాయ సేవా వారధి గత రెండు సంవత్సరాలుగా ఎంతో కృషి చేస్తుందని వారిని అభినందించారు.ఆశంబాబు, క్రాంతికుమార్, బద్య, తిరుపతయ్య, రమేష్, వెంకటయ్య, పాతూరి బ్రహ్మయ్య, నందిగామ సురేష్ కుమార్, మామిడి శ్యాంసుందర్ రెడ్డి, అగ్గ నూరు విశ్వం, కొంకళ్ల చెన్నయ్య, చెంది తిరుపతి రెడ్డి, వెంకట్‌రాంరెడ్డి, విజయ్‌కుమార్ రెడ్డి, సర్వర్ పాషా, అందె మోహన్, పులిమామిడి రాజేష్, దంగు శ్రీనివాస్, పూజారి మల్లేష్, దండు శరత్ బాబు, మల్లేష్, దత్తాత్రేయ, శివశంకర్ గౌడ్, సుమంత్, హనుమంత చారి, నరేందర్, రాఘవేందర్ పాల్గొన్నారు.


## అమ్మవారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలి



అమ్మవారికి పూజలు చేస్తున్న బీజేపీ నాయకులు శ్రీవర్ధన్ రెడ్డి

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (అక్టోబరు 05) :** దేవి నవరాత్రులలో భాగంగా మూడవ రోజు షాద్‌నగర్ పట్టణం ఆర్‌టీసీ కాలనీలో అన్నపూర్ణ దేవిగా దర్శనమిచ్చిన దుర్గామాతను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరాగా పర్వదినానికి ముందు నవరాత్రులు దేవిని భక్తులు భక్తి శ్రద్ధలతో పూజిస్తారని, శరన్నవరాత్రుల్లో అమ్మవారు ఒక్కో రోజు ఒక్కో అవతారంలో అలంకరించి పూజిస్తారని తెలిపారు. బీజేపీ నాయకులు మల్చాలం మురళీ, సాయికృష్ణ,సుధాకర్, బిక్షపతి, నారా యణస్వామి పాల్గొన్నారు.

## జ్ఞానసరస్వతి దేవాలయంలో శరన్నవరాత్రులు



**యాచారం అక్టోబరు5,ప్రభాతవార్త :** యాచారం మండల పరిధిలోని వనపర్తి గ్రామంలో మూడవ రోజు శ్రీ అన్నపూర్ణ దేవి అలంకరణలో జ్ఞానసరస్వతి మాత దర్శనం ఇచ్చారు.విశేష కార్యక్రమాలు రోజుకు పిడికెడు బియ్యం అనే నివేదనతో అన్నపూజ కార్యక్రమం,సామూహిక లలితా సహస్రనామ పారాయణం,కుంకుమార్చణ,అఖండ హారతి నిర్వ హిం చారు.ముఖ్యఅతిథిగా సునీతారామ్మోహన్ హాజరైమాట్లాడుతూ. ..మాతృశక్తి తలచు కుంటే ఏదైనా చేయగలరని అందుకు ఇక్కడ జరుగు తున్న .రోజుకో పిడికెడు బియ్యం అనే నినాదంతో మనం రోజు తినే ముందు పిడికెడు బియ్యం పక్కన పెట్టి ఆ బియ్యాన్ని ఇలాంటి పుణ్యకార్యంలో వాడడం,ఆ బియ్యాన్ని అవసరార్థులకు వాడడమేనే గొప్ప నినాదాన్ని అందరూ ఆచరించాలన్నారు..ప్రఫుల్ల అకాడమీ సభ్యులు కచేరి నిర్వహించారు. ఆలయ మాతృమండలి సభ్యులు సునీత రామ్మోహన్ ని ప్రఫుల్ల అకాడమీ వారిన్ని సత్కరించారు. ఆలయ మాతృ మండలి సభ్యులు, శరన్నవరాత్రి ఉత్సవమండలి సభ్యులు, చుట్టుపక్కన ప్రాంతాల నుండి సుమారు 300మంది మాతృమూర్తులు పాల్గొన్నారు.

## ఘనంగా వెంకటస్వామి జయంతి వేడుకలు



పూలమాల వేసి నివాళులర్పిస్తున్న చైర్మన్ కొండల్ రెడ్డి తదితరులు

**ఘట్‌కేసర్ రూరల్, అక్టోబరు 5, ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్ కార్యాలయంలో మాజీ ఎంపీ స్వర్గీయ జి. వెంకట స్వామి 95 వ జయంతి సందర్భంగా శనివారం చైర్మన్ బి. కొండల్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ వెంకట స్వామి సేవలు కొనియాడాదగినవని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ కమిషనర్ వీరారెడ్డి, కౌన్సిలర్లు చింతల రాజశేఖర్, సింగిరెడ్డి సాయి రెడ్డి, సుర్వే రవీందర్ గౌడ్, మేనేజర్ అంజన్ రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వాణి, నాయకులు అబ్బవతి నర్సింహ, ఆకిటి బాల్‌రెడ్డి మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా గుడిసెల వెంకటస్వామి జయంతి వేడుకలు



నివాళులర్పిస్తున్న నాయకులు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (అక్టోబరు 05) :** పేదల దేవుడు కాంగ్రెస్ పార్టీ దివంగత నేత గుడిసెల వెంకటస్వామి (కాక) అని షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ కొనియాడారు. మాజీ కేంద్ర మంత్రి దివంగత కాంగ్రెస్ నేత గడ్డం వెంకటస్వామి 95వ జయంతి వేడుకలు షాద్‌నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ హైదరాబాద్ ప్రజలతో వెంకటస్వామికి ప్రత్యేక అనుబంధం ఉందని, పేదలు, కార్మికుల పక్షపాతి అని కొనియాడారు. కార్మికుల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేశారు. పేదలకోసం అనేక బస్తీలు నిర్మించారని, కార్మిక ఉద్యమంలో కాకా ప్రత్యక్షంగా పోరాటం చేశారని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో జైలుకు కూడా వెళ్లారని వివరించారు. నేటికీ కాకా అడుగు జాడల్లో ఎంతో మంది నడుస్తున్నారని అన్నారు. అందుకే కాంగ్రెస్‌పార్టీ కాకాకు సరైన గుర్తింపు ఇచ్చి గౌరవించిందని తెలిపారు.స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కృష్ణారెడ్డి, పి.రఘు, చెంది తిరుపతిరెడ్డి, దండు శ్రీనివాస్ యాదవ్, చంద్రశేఖర్, మహ్మద్ ఇబ్రహీం, జమ్రుద్‌ఖాన్, రాజేందర్ రెడ్డి, సీతారాం, తుపాకుల శేఖర్, లింగారెడ్డిగూడ అశోక్, గంగనమోని సత్త య్య, మంగలి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దారు కార్యాలయాన్ని సందర్శించిన ఆర్డీవో



తహశీల్దారు కార్యాలయంలో ఫైళ్లను పరివీలిస్తున్నఆర్డీఓ వాసుచంద్ర

**పూడూరు, అక్టోబర్ 5 , ప్రభాతవార్త :** భూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వికారాబాద్ ఆర్డీవో వాసుచంద్ర పేర్కొన్నారు.శనివారం పూడూరు మండల తహశీల్దారు కార్యాలయాన్ని సందర్శించి ఫైళ్లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న భూసమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని సుచించారు. సిబ్బంది సమయపాలన పాటించాలని వివరించారు. తహశీల్దారు భరత్,కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నాచారంలో పూర్తి అయిన డిజిటల్ కార్డుల సర్వే



నాచారం గ్రామపంచాయతీ సర్వేలో పాల్గొన్న అధికారులు

**దోమ.అక్టోబర్ 5 ప్రభాతవార్త.**మండల పరిదిలోని ఖమ్మం నాచారం గ్రామపంచాయతీ పైలెట్ ప్రాజెక్టులో బాగంగా మూడవ రోజు డిజిటల్ కార్డులసర్వే శనివారం నాడు పూర్తి చేశారు.గ్రామములో మూడు రోజులుగా అన్ని శాఖల అదికారులు గ్రామములో పర్యటించి ఇంటింటి సర్వే జరిపారు.ఈ సందర్భముగ మండల తహాసిల్‌దార్ పురుషోత్తం మాట్లాడుతూ గ్రామములోని అందరి ఇళ్ళు సర్వే చేసి ఉన్నత అదికారులకు పంపించడము జరుగుతుందని అన్నారు.ప్రభుత్వ ఆదేశాల ప్రకారం కొత్త కార్డులు అందజేయడం జరుగుతుందని తెలిపారు.గ్రామములో 102 పాత ఇళ్ళు,కొత్తవి 46 కుటుంబాలు కార్డుల కోసం దరఖాస్తు చేయడం జరిగిందని అన్నారు.ఎంపిడిఓ మహేశ్‌బాబు,యంపిఓ సోమలింగం,ఆర్ఐ సుదర్శన్,పంచాయతీ కార్యదర్శి అలీం,జమీల్,వినోద్,సిసి అంజమ్మ ,అంగన్‌వాడి కార్యకర్త అనిత, ఆశవర్కర్ శోభ,మాజిసర్పంచ్ యాదయ్య, శాంత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన మాజి సర్పంచ్

**దోమ.అక్టోబర్ 5 ప్రభాతవార్త.:**మండల పరిదిలోని మోత్కూర్ గ్రామ పంచాయతీ పరిదిలోని ఖమ్మం నాచారం గ్రామ శివారులోని కట్టమైసమ్మ దేవాలయములో పూజలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్బముగ శని వారం నాడు కుల్కచర్ల మాజి సర్పంచ్ డాక్టర్ జానకిరాం దంపతులు ప్రత్యేక పూజలు జరిపారు. కోరిన మెక్కులు తీర్చే



కట్టమైసమ్మ అమ్మవారిని అందరు బాగుండాలని కోరారు. అనంతరం అమ్మవారికి పట్టువస్త్రాలుసమర్పించి అలంకరించారు.